పీఏసీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కామేశ్వరరావు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సిబ్బంది (పిఎసిఎస్) సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి కామేశ్వర రావు తెలిపారు. మంగళవారం స్థానిక అమర్ భవన్లో ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ప్రకారం 94 సహకార సంఘాలలో ఏబిసిడి వర్గీకరణ ప్రకారం అన్ని ఖాళీలను భర్తీ చేయా లన్నారు. షరతులు లేని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ప్రస్తుతం పీఏసీఎస్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు హెచ్ ఆర్ పాలసీ నియమ నిబంధనలకు లోబడి ఎటు వంటి అర్హత పరీక్షా లేకుండా ప్రమోషన్ ఇవ్వా లన్నారు. సంఘంలో రిటైర్ అయిన ఉద్యోగికి కేటగిరీలతో సంబంధం లేకుండా కనీసం ఐదు లక్షల రూపాయల బెనిఫిట్ ఇవ్వాలని కోరారు. సంఘంలో జాయిన్ అయిన తేదీ ప్రకారం సర్వీస్ లెక్క కట్టి జీవో 36 ప్రకారం సర్వీస్ రిజిస్ట్రేషన్ లో నమోదు చేసి వేతనాలు పెంచాలన్నారు. ఇప్పటికే ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాలు సమర్పించి నప్పటికీ స్పందించక పోవడం దారుణం అన్నారు. కావున నేడు జరిగే ధర్నా కార్యక్రమంలో విజయనగరం భారతీపురం జిల్లాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది పాల్గొనాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్.రామ్మూర్తి ప్రధాన కార్యదర్శి బి.రాము నాయుడు పాల్గొన్నారు.

సీతంలో ఇన్నోవేషన్ వ్యాలీ

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : అంకుర పరిశ్రమలకు కావాల్సిన అన్నీ వసతులను. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము ఆవిష్కరణ సంఘం ద్వార సమకూరుస్తున్నదని టి.అనిల్ కుమార్, సీఇఓ, ఇన్నోవేషనసొసైటీ, వివరించారు. సీతం ఇంజనీరింగ్ కలశాలలో జరిగిన అవగాహన సదస్సులో ప్రసంగిస్తూ వ్యవస్థాపక, సృజనాత్మక శక్తి పెంపొందించటానికి కావాల్సిన వసతులు, సలహాలు మరియు ప్రభుత్వం తరపున పెట్టుబడితో సహాయము అందజేయగలమని అనిల్ కుమార్ వివరించారు. ఈ సభలో ఎన్ ఆర్‌డిసి డైరెక్టర్ డా. బి.కె.సాహు విద్యార్ధులలో అమితమైన సృజనాత్మక శక్తి దాగి ఉన్నదని దానినిప్రకాశింప చేయడమే తమ ముఖ్యోద్దేశ్యమని అన్నారు. ఈ సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ్మూర్తి, వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీమతి చెలపాక వెంకట లక్ష్మి, డా.డి.దామోదర్, డీన్ రీసెర్చ్ డా.నరేంద్ర, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఇటువంటి సాకారాత్మక కార్య క్రమములు నిర్వహిస్తున్నందుకు అభినందిస్తూ కళాశాల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీ లక్ష్మి, మరియు సత్య విద్యాసంస్థల చైర్మన్ బొత్స సత్యనారాయణ సందేశం పంపించారు.

అవకతవకలు లేకుండా ధాన్యం కొనుగోలు నిర్వహించాలి

విశాలాంధ్ర - గుర్ల : రైతుకు నష్టం కలవకుండా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని జెడ్పీటీసీ అప్పలనాయుడు రైతు భరోసా కేంద్రం సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలపై రైతు భరోసా కేంద్ర సిబ్బంది, మండల అధి కారులతో, సివిల్ సప్లై అధికారులుతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వైసీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు నిర్వ హించడంతో పాటు సకాలంలో పేమెంట్లు పడేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు దళారులు మధ్యవర్తులు నమ్మి మోసపోవద్దు అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశుగణ అభివృద్ధి చైర్మన్ బంగారు నాయుడు, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు మధు, తహశీల్దార్ పద్మావతి, మండల వ్యవసాయ శాఖ అధికారి, సొసైటీ సీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

అక్కాచెల్లెమ్మల సొంతింటి కలను సాకారం చేస్తాం

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : ఇళ్ల నిర్మాణం పై పవన్ కళ్యాణ్ ఎక్కడకు చర్చకు వచ్చినా సిద్ధమని మంత్రి జోగి రమేష్ అన్నారు. కొద్ది రోజుల క్రితం ఈ లేఅవుట్‌కు వచ్చిన జనసేన నేత పవన్ కల్యాణ్‌కు, జరుగుతున్న ప్రగతి కనిపించ లేదా అని ప్రశ్నించారు. ఒక్క లబ్ధిదా రుడైనా పవన్‌ను కలిసి, తమ ఇబ్బందులు ఏమైనా చెప్పారా అని నిలదీశారు. లేఅవుట్‌లో జరుగుతున్న ప్రగతిని పరిశీలించకుండా, చౌకబారు విమర్శలకు దిగారని ధ్వజమెత్తారు. జగనన్న ఇళ్ల నిర్మాణంపై పవన్ కల్యాణ్ ఎక్కడ చర్చకు వచ్చినా, సిద్ధంగా ఉన్నామని మంత్రి ప్రకటించారు. విజయనగరం గుంకలాం జగనన్న హౌసింగ్ లే అవుట్ ను మంగళ వారం గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగిరమేష్ సందర్శించారు. ఇళ్ల నిర్మాణం జరుగుతున్న తీరు, కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. అక్కడి మౌలిక సదుపాయాలపై ఆరాతీసారు. ఇటుకల తయారీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటుకల ఉత్పత్తిని మరింతగా పెంచాలని మంత్రి జోగి రమేష్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో జగనన్న గృహ నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నామన్నారు. గుంకలాం లే అవుట్‌లో 12,216 ఇళ్లను మంజూరు చేస్తే 10,600 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇళ్ల నిర్మాణానికి ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఇళ్ల నిర్మాణం ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని చెప్పారు. ఈ లే అవుట్‌ను గతంలో సందర్శించిన జనసేన నేత పవన్ కళ్యాణ్ ఇక్కడ కమాన్ తప్ప ఏమీ లేదన్నారన్నారు. ఏ ఒక్క లబ్ధిదారుడైనా తమకు ఇళ్ల నిర్మాణంలో ఇబ్బందులు ఎదురయ్యాయనీ చెప్పారా? అని ప్రశ్నించారు. ఇళ్ల నిర్మాణం ఎలా జరుగుతుందో కనీసం పరిశీలన చేయకుండా పవన్ కళ్యాణ్ చౌకబారు మాటలు మాట్లాడారని విమర్శించారు. రాష్ట్రంలో 2.50 నుంచి 3 లక్షల కోట్ల విలువైన ఆస్తిని 31 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు ఇవ్వబో తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

గుంకలాంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : మండలంలో గుంకళాం గ్రామంలో గ్రామీణ వైద్యుల సంఘం,మిమ్స్ హస్పెటల్ సహకారంతో ఆ గ్రామ సర్పంచ్ నాగరాజు అధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ వైద్య శిబిరాన్ని మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ నడిపేన శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మిమ్స్ ఆసుపత్రి వైద్యులు మరియు గ్రామీణ వైద్యుల సంఘం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. డాక్టర్ సాయి కృష్ణ (అర్థో) డాక్టర్ కళ్యాణ్ వర్మ జనరల్ సర్జన్, డాక్టర్ శ్రావణి సుమారు 200 రోగులను పరీక్షించి సుగర్, బీపి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు గెద్ద చిరంజీవి, ఉపాధ్యక్షులు ఉమా శంకర్, స్థానిక ఆర్‌ఎంపీ సత్యం నారాయణ, అప్పలస్వామి మిమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి ప్రణాళికపై గ్రామసభ

విశాలాంధ్ర - మెంటాడ : మండలం లోని పెద్ద మేడపల్లి సచివాలయ పరిధిలో ఉప సర్పంచ్ పోరి పి.రెడ్డి అప్పలనాయుడు అధ్యక్షతన గ్రామా భివృద్ధి ప్రణాళికపై గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభ కు ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ పంచాయతీ అధికారి వి.వి. రవికుమార్ మాట్లాడుతూ గ్రామ అవసరాలకు సంబంధించి పంచా యతీ తీర్మానం ద్వారా గ్రామ పంచాయితీ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేసుకుని గ్రామ అభివృద్ధికి వార్డు మెంబర్లు, గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు. గ్రామ స్థాయి అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు సమిష్టి కృషితో గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలని ఆయన అన్నారు. ముందుగా గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది గ్రామములో చేపట్టిన పనులు, ప్రగతి ని ఆయన అడిగి తెలుసుకున్నారు. జిల్లా స్థాయి అధికారులు పర్యటించినప్పుడు ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని ఒకవేళ వచ్చినట్లయితే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి హెచ్చరించారు. ఈ గ్రామ వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, పలువురు గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల బడ్జెట్ సమావేశం

విశాలాంధ్ర - జామి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 2023-24కు సంభందించిన అంచనా బడ్జెట్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యాలయ సమావేశం హాల్‌లో ఎంపిపి ఎస్. అరుణ అధ్యక్షతన సమావేశంకు ఏర్పాటు చేయగా కోరం తగినంత మంది ఉండడంతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇవో పిఆర్‌డి లక్ష్మి 2022-23కు సంభందించిన బడ్జెట్ అమలుపైనా, అంచనా బడ్జెట్‌ను సభ్యులకు వివరించారు. పలు అంశాలపై ఎంపిటిసి సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఎంపిడివో ఎం. సతీష్ వివరణ ఇచ్చారు. 2023-24లో అంచనా బడ్జెట్‌లో ప్రారంభ నిల్వ రూ.2540843గాను, రాబడులు 34,72,58,000లుగాను, ఖర్చులు రూ.34,61,95,500, అంత్య విలువ 36,03,343లుగా చూపించారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి గొర్లె సరయు, వైస్ ఎంపిపిలు ఎన్నింటి విజయలక్ష్మి, గేదెల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

250 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - దత్తిరాజేరు : మండల పరిధిలో గల పెదమానాపురం గ్రామంలో కీ"శే " రౌతు జయప్రసాద్ నాయుడు మాజీ ఏఎంసీ చైర్మన్ 5వ వర్ధంతి సందర్భంగా గ్రామ సచివాలయ ఆవరణంలో ఆయన సతీమణి జెడ్పీటీసీ సభ్యురాలు రౌతు రాజేశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ వారిచే సుమారు 54 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. బ్రీందా హాస్పిటల్ వారిచే 250 మంది పేషెంట్లకు షుగరు, బిపి, రక్త పరీక్షలు తనిఖీ నిర్వహించి ఉచితంగా మందులు, పళ్ళు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్, మాజీ జెడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కడుబండి రమేష్ నాయుడు, ఏఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు సుమల శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ నరేష్

విశాలాంధ్ర - పూసపాటిరేగ : మొబైల్ ఫోన్స్ వాడు తున్నారా ఆన్లైన్లో సైబర్ నేరగాళ్లుతో జాగ్రత్తగా ఉండండి రకరకాల ఫోన్ల మెసేజ్‌లతో మిమ్మల్ని మభ్యపెట్టి మీ బ్యాంకు పాస్వర్డు ఓటీపీలో తెలుసుకొని మీ బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసేస్తారు. అనవసరమైన యాప్ డౌన్లోడ్ చేసుకుని చెప్పుకోలేని చిక్కుల్లో పడొద్దని స్థానిక ఎస్ఐ నరేష్ అన్నారు. పతివాడ జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం నాడు జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైబర్ క్రైమ్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు నైతిక విలువలు పై అవగాహన అనే అంశంపై, ట్రాఫిక్ రూల్స్ పై ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్‌తో పాటు స్కూల్ టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్దే తన ముఖ్య ఉద్దేశ్యం అని సీఎం జగన్మోహన్ రెడ్డి సంకల్పించుకొని సుపరిపాలన అందిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు తెలిపారు. మంగళవారం మండలంలోని రంగరాయ పురం గ్రామంలో ఆయన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. వైస్సార్సీపీ పాలనలో సంక్షేమ పథకాలుప్రతీ ఇంటికి అందుతున్నాయని ఏ గడపకు వెళ్లిన ప్రజలు ఉత్సాహంతో ఉన్నారని ఎమ్మెల్యే శంబంగి అన్నారు.

అభ్యసన స్థాయిని మెరుగుపర్చుకోవాలి : డీఈఓ లింగేశ్వరరెడ్డి

విశాలాంధ్ర - భోగాపురం : టీచింగ్ ఎట్ లెవెల్ శిక్షణతో విద్యార్థుల అభ్యాసన స్థాయిలను మెరుగుపరచాలి అని జిల్లా విద్యా శాఖాధికారి లింగేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో జరుగుతున్న రెండవ విడత టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ శిక్షణ కేంద్రంను విజయనగరం జిల్లా విద్యాశాఖ అధికారి బి.లింగేశ్వర్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసన స్థాయిలను మెరుగువరుచుటకు కృషి చేయాలని కోరారు. 3,4,5 తరగతుల్లో వెనుక బడిన విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించ వచ్చునని తెలిపారు. తెలుగు గణితంలో బేస్ లైన్ పరీక్షలు నిర్వహించి, అంతర్జాలంలో నమోదు చేయాలని కోరారు. అనంతరం ఎయిర్పోర్టులో నిర్మాణంలో మూసి వేయబడుతున్న గూడపువలస, రెల్లి పేట,ముడు సర్ల పేట, బైరెడ్డి పాలెం పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణమూర్తి, రిసోర్స్ పర్సన్లు, బి గౌరీ శంకర్, ఎ.వైకుంఠ రావు పాల్గొన్నారు.

విద్యార్థులు అధునాతన ఆవిష్కరణ అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : విద్యార్థులు నూతన అధునాతన ఆవిష్కరణలు అందిపుచ్చుకోవాలని ఏపీ ఇన్నోవేటివ్ సొసైటీ సిఇఓ తెంటు అనీల్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.నరసింహరావుతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ రాబోయే కాలంలో శక్తి ఉత్పాదక రంగాలదే పైచేయి కానుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ విధానాలను ఆయన వివరించారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.నరసింహరావు మాట్లాడుతూ 2030 నాటికి భారత్ 6 ట్రిలియన్ల సంపదకు నిలయంగా మారబోతుందన్నారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు చేతుల మీదుగా అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒఇటి డీన్ ప్రొఫెసర్ కె.కృష్ణమూర్తి, బిబిఎ విభాగాధిపతి మధుస్మిత చౌదరి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎస్వీ రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయం

విశాలాంధ్ర - చీపురుపల్లి : రానున్న ఎన్నికల్లో చీపురుపల్లిలో తెదేపా విజయం ఖాయమని తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంటరీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. నియోజకవర్గ పరిధిలోని చీపురుపల్లి, గరివిడి, మెరకముడుదాం, గుర్ల మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లతో చీపురువల్లిలో నాగార్జున తన నివాసంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకీ అసంతృప్తి పెరిగిపోతుంది అన్నారు.అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఒక్క పరిశ్రమ ఏర్పాటు కాలేదని అన్నారు.

ధాన్యం విక్రయంలో దళారులను నమ్మి మోసపోవద్దు

విశాలాంధ్ర - పార్వతీపురం : ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం. దేవుల నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 ఖరీఫ్ సీజనుకు సంబంధించి వ్యవసాయ శాఖ ధాన్యం దిగుబడి అంచనాలకు అనుగుణంగా రైతుల సౌకర్యార్థం జిల్లాలో గల 306 రైతు భరోసా కేంద్రాలను (ఆర్బికె), ప్రొక్యూర్మెంట్ సహాయ ఏజన్సీ (పిఎస్ఎ)ల ద్వారా అనుసంధానం చేసి 188 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు ఈ అవకాశమును సర్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో 188 రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ప్రారంభించారని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఇప్పటికే అన్ని కేంద్రాలలో ప్రారంభమైందని, 22,600 మెట్రిక్ టన్నుల ధాన్యంను రైతులు వద్ద నుండి కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేటట్లు చూడాలని, దగ్గరలో గల రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించి ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న గోనె సంచులు, హమాలీలు, రవాణా (జి.ఎల్.టి) వంటి మౌళిక సదుపాయాలను వినియోగించుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు విక్రయించి లబ్ది పొందాలని కోరారు.

మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలి

విశాలాంధ్ర - సాలూరు రూరల్ : మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక సాధికారతను సాధించాలని అర్బన్ సిడిపిఓ సత్యవతి అన్నారు. మంగళవారం పట్టణంలో 2వ వార్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో మహిళల ఆర్థిక సాధికారత సాధించాలి అనే అంశంపై మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివద్ధితో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. స్వయం ఉపాధి కోసం పొదుపు సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా రక్షణ చట్టాలను ,లైంగిక వేధింపుల నిషేధ చట్టం కోసం అవగాహన కల్పించారు. పోలీసు శాఖ వారు అందిస్తున్న దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని వాటిపై అవగాహన పెంచుకోవాలని కోరారు. మహిళలు వేధింపులకు గురైతే ఐసిడియస్ వారికి తెలియ పరిస్తే బాధితులకు అండగా నిలుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు సూపర్ వైజర్ రమణమ్మ, విజయ, లలిత, పాల్గొన్నారు.

అధికారులు పట్టించుకోండి!

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం మండల సర్వసభ్య సమావేశం సదాగా జరిగింది. మండలంలో జరిగి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా ప్రతినిధులకు తెలియ జేయాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకునే చర్యలు ఏమిటని అడిగారు. ఆలాగే పాఠశాలలకు ప్రహరీలు నిర్మించాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రం లు ఏర్పాటు చేయాలని కోరారు. యంపీ.పి. దీనమయ్యా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమ లో పలువురు ప్రజా ప్రతినిదుకు హాజరు అయ్యారు. యం.పి.డి.ఓ జగదీశ్ సభను సక్రమమం గా నిర్వహించి ప్రజా ప్రతినిధులు ప్రశ్నలకు అధికారులచే సమాధానం ఇప్పించడం జరిగినది. ఈ కార్యక్రమ లో వైద్య, విద్య, వెలుగు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సైబర్ ఫిర్యాదులకై 1930 నంబరుకు ఫోన్ చేయండి

విశాలాంధ్ర - రేగిడి : బ్యాంకు ఖాతాలో నగదు పోయినా, యాప్ల ద్వారా రుణాలు ఇస్తానని నమ్మ బలికినా సైబర్ పిర్యాదుల కోసం 1930 నంబరుకు సకాలంలో ఫోన్ చేస్తే స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఎస్సై ఈ.శ్రీనివాసరావు తెలిపారు.ఎటువంటి పత్రాలు లేకుండా అతి తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని మెసేజ్లు వస్తాయన్నారు. ఫోన్ యాప్ నుంచి లోన్లు తీసుకుంటే కుటుంబ సభ్యులకు వేధింపులు, కష్టాలు తప్పవని హెచ్చరించారు.

రూ.40 లక్షలతో రహదారి పునర్నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : మునిసిపల్ పరిధిలో గల ఐటిడిఎ బంకు వద్ద నుండి డంపింగ్ యార్డ్ వరకు గల ఆర్ అండ్ బి రోడ్డు ప్రధాన రహదారి భారీ వాహనాల రద్దీ మూలంగా తీవ్రంగా పాడైపోయిన నేపథ్యంలో ఆ రోడ్డు పునర్నిర్మాణం పనులు చేపట్టేందుకు అవసరమైన 40 లక్షల రూపాయల నిధులను ఎమ్మెల్యే అలజంగి జోగారావు రాష్ట్ర ప్రభుత్వంచే ఇటీవల మంజూరు చేయించి, టెండర్లు సహితం పూర్తి చేసుకుని పునర్నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే జోగారావు చేతుల మీదుగా పాత బస్టాండ్ కూడలి వద్ద ఘనంగా శంకు స్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనులు సత్వరం ప్రారంభించి సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులకు ఆదేశించామని, అలాగే పాత బస్టాండ్ కూడలి నుంచి కొత్తవలస ఫ్లై ఓవర్ వరకు రహదారిని మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పునర్నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్య క్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, అధికారులు ఆర్ అండ్ బి డిఈ అప్పాజీ, మున్సిపల్ ఎఈ ఆనంద్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై ప్రపంచ మహిళా సాధికార సంస్థ ప్రతినిధుల బృందం పరిశీలన

విశాలాంధ్ర - కురుపాం : ప్రకృతి వ్యవసాయంలో రైతుల అనుభవాలను తెలుసుకోవడానికి లండన్, అమెరికా దేశాలకు చెందిన ప్రతినిధుల బృందం గరుగుబిల్లి మరియు కురుపాం మండలాలలో పర్యటించారు. సోమవారం మరియు మంగళ వారం ఈ రెండు మండలాలకు చెందిన తోటపల్లి, మంత్రజోళ, గుంజరాడ, కొండబారిడి, వలస బల్లేరు మరియు దురిబిలి గ్రామాల్లో పర్యటించి వివిధ అంశాలను తెలుసుకున్నారు. ఈ బృందంలో జీడబ్ల్యూఎస్ (గ్లోబల్ ఉమెన్ స్లైక్) సంస్థ బృంద సభ్యులు సాల్వేజ్ ఫ్రాన్సిస్ - లండన్, డీన్ కేదాల్ - అమెరికా, మంజు.గోర్దియా (చత్తీస్ ఘడ్), డీపీఎం వి. షణ్ముఖ రాజు, జట్టు ట్రస్ట్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సరోజ్ ప్రహరాజ్ లతో కలసి పర్యటించారు. తోటపల్లి గ్రామంలో అన్నపూర్ణ పంటల నమూనా సందర్శించారు పంట విధి విధానాలు, ఆహార భద్రతకు ఎలా తోడ్పడుతుంది అనే విషయాలను తెలుసుకున్నారు. ప్రహారాజ్ మాట్లాడుతూ 4000 మందితో అన్నపూర్ణ పంటల నమూనాలు, 100 గ్రామాలు బయో గ్రామాలు జట్టు ట్రస్ట్ ద్వారా చేశామని తెలిపారు. తోటపల్లి లో గల రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి మహిళా రైతులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మంత్రజోల గ్రామంలో మహిళా సంఘ సభ్యులు నిర్వ హిస్తున్న మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ సందర్శించి వారి యొక్క విజయగాధలను తెలుసుకున్నారు. గుంజరాడ గ్రామంలో ఆరిక తురకన్న, ఆరిక నాగేశ్వర రావులు సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానంలో 365 రోజుల పంటలు నమూనాలను పరిశీలించారు. లీజు భూమి ద్వారా నిరుపేద రైతులు ఎలా ఆదాయాన్ని పొందుతున్నారు? కుటుంబ పోషణకు ప్రకృతి వ్యవసాయం మరియు మహిళా సంఘం ఏవిధంగా సాయపడుతుంది అనేది వివరించింది పార్వతి అనే మహిళ.ఇదే గ్రామంలో పశువుల మూత్ర సేకరణకు చేపట్టిన కేటిల్ షేడ్ లైనింగ్ ను పరిశీలించి రైతులకు ఏవిధంగా ప్రకృతి వ్యవసాయ సాగులో ఉపయోగ పడుతుంది తెలుసుకున్నారు. కొండబారిడి గ్రామంలో మహిళా సంఘాల సభ్యులతో ముచ్చటించి సంఘాల ద్వారా వారు సాధించిన ఆర్థకాభివృద్ధిని, నూరు శాతం శ్రీవరి, నూరు శాతం ప్రకృతి వ్యవసాయ గ్రామంగా ఎలా అభివృద్ధి చేసుకున్నారో తెలుసుకున్నారు. మహిళా సంఘాల ఏర్పాటుకు జట్టు పారి నాయుడు మాస్టర్ చేసిన కృషిని వివరించారు. సంఘం ద్వారా సాదించిన సాధికారత, దంపుడు బియ్యం కేంద్రం ద్వారా నిరుపేద కుటుంబాలకు అందిస్తున్న చేయూత, సారా మరియు బొగ్గు కాల్చే పద్ధతులను ఎలా నిర్మూలించారో వివరించారు. పాఠశాల విద్యార్థులు ద్వారా చేపట్టిన బడి నుండి పొలం బడికి కార్యక్రమంలో పాల్గొన్నారు.

50 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - వంగర : వంగర మండలం లో మగ్గూరు గ్రామంలో వైద్యశిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గ్రామంలోగల 35 మంది పెద్దలకు వివిధారకాలు సమస్యలతో భాధపడుతున్న వారికి డాక్టర్ సి.హెచ్. జ్యోతి, డాక్టర్ సందీప్ లు వైద్య పరీక్షలు చేశారు.అలాగే 15 మంది విద్యార్థులకు వేరు టెస్టులు చేశారు.మొత్తం 50 మందికి అవసర మైన మందులు సరఫర చేశారు. ఈ కార్యక్రమంలో బీపీ,సుగర్ తదితర వాటికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలోడాక్టర్లు సిహెచ్‌జ్యోతి, సందీప్, సిహెచ్‌వో చొక్కాపు రామారావు, హెచ్ వి.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్ ఎంపికలు



విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సీసీ విభాగం 13వ ఆంధ్ర బెటాలి యన్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేశవరావు అధ్యక్షతన ఎన్సీసీ క్యాడెట్ సెలక్షన్లు మంగళవారం నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం 13వ ఆంధ్ర బెటా లియన్ నుంచి హవల్దార్లు సురేంద్ర ప్రసాద్, నాయక్ రోషన్ లాల్ పర్యవేక్షణలో విద్యార్థులకు శారీరక దృఢత్వం, పరుగులో ప్రతిభ చూపిన 19 మంది విద్యార్థులను ఎన్సీసీ క్యాడేట్స్ గా ఎంపిక చేశారు. కళాశాల ఎన్సీసీ కేర్ టేకర్ భాస్కర్, కళాశాల అధ్యాపకులు, ఎన్సీసీ క్యాడేట్స్ పాల్గొన్నారు.

అసిస్టెంట్‌ను తొలగించాలని వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా

విశాలాంధ్ర - బెలగాం : జియ్యమ్మవలస మండల కేంద్రంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న తోటపల్లి సుజాత ఉపాధి కూలీలు పనికి వెళ్లకుండా ప్రభుత్వ ఎఎన్ఎం, విఓఏ పేరున, డిగ్రీ చదువుతున్న విద్యార్థుల పేరున, వలస కూలీలు, గ్రామం లో చిరు వ్యాపారుల పేరున ఎన్ఎంఆర్‌లు వ్రాసి లక్షల రూపాయల అవినీతికి పాల్పడి నట్లు గతంలో ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేసి అక్రమాలు పాల్పడినట్లు రుజువయినప్పటికీ ఇంత వరకు విధుల నుండి తొలగించలేదని నాయకులు ఆరోపిస్తూ మంగళవారం డ్వామా కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డ్వామా పీడీకి మెమోరాండం అందచేశారు. డ్వామా పీడీ స్పందిస్తూ నవంబర్ 26వ తేదీన సుజాత ను ఫీల్డ్ అసిస్టెంట్ విధుల నుండి తొలగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు, పి. రాము, అధ్యక్షుడు రెడ్డి ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడు చింతల తవిటినాయుడు, భూతాలు మోహనరావు పాల్గొన్నారు.

చట్టం చేసే అధికారం ప్రభుత్వానికి లేదు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : పార్లమెంట్లో చేసిన చట్టాలపై రాష్ట్ర ప్రభు త్వానికి చట్టం చేసే అధికారం లేదు అని మాజీ ఎమ్మెల్సీ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టం పార్లమెంట్ చేసిందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి చట్టం చేసే అధికారం లేదని అన్నారు. అదే విధంగా రాష్ట్రం ప్రభుత్వానికి రాష్ట్ర జాబితాలో ఉండే అంశాలపై రాష్ట్ర శాసనసభకి పూర్తి అధికారం ఉందని కేంద్ర జాబితా అంశాలపై కేంద్రాలకు మాత్రమే అధికారంలో ఉన్నాయన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి రాజధాని నిర్మించుకునేందుకు 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలను ద్వారా సిఆర్డిఏ చట్టానికి ద్వారా ఒప్పందం మేరకే భూములు ఇవ్వడం జరిగిందని దానిపై రైతుల ఏ హామీతో భూములు ఇచ్చారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేపట్టాలన్నారు. దీంతో పాటు రాజధాని కేటించిన భూములు కేవలం అమరావతి అక్కడ ప్రజల అవసరాలకు మాత్రమే ఉపయోగించాలి తప్ప మరింకే ఏ విధమైన అవసరాలకి ఆ భూమిని ఉపయోగించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల పార్టీ అధ్యక్షుడు గుంట్రెడ్డి రవికుమార్ డి.మోహన్ రావు మాజీ పట్టణ అధ్యక్షులు కోల వెంకట్రావు మాజీ మండల అధ్యక్షులు బొంగడ రామ్మూర్తి అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట్ నాయుడు కౌన్సిలర్ బడే గౌడ్ నాయుడు వెంకంపేట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు జాగాన ధనంజయ్ రావు టిడిపి సీనియర్ నాయకులు కాపారపు జనార్దన్ రావు 16 వార్డు టిడిపి నాయకులు బంకపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ సమావేశం



విశాలాంధ్ర - పాలకొండ : నగర పంచాయతీ సమావేశం చైర్‌పర్సన్ వై. రాధాకుమారి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ విక్రాంత్ మాట్లాడుతూ 20వార్డుల్లో సమస్యలన గుర్తించి త్వరితగతిన పనులను పూర్తి చేస్తూ సమస్యలను పరిష్కరించాలని తీర్మానం చేశారు. వార్డుల్లో పర్యటన చేయడం వలన సమస్యలు తెలుస్తాయని, ఆ సమస్యలను ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని సూచించారు. ప్రధానంగా పారిశుద్ధ్య నిర్వహిన, కాలువల శుభ్రత, తాగునీటి సరఫరా అంశాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ సర్వేశ్వరరావు, వైస్ చైర్మన్‌లు రౌతు హనుమంతురావు, పి. ప్రతాప్‌రావు, కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాయితీతో ఐటీడీఏలో విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - సీతంపేట : ఐటిడిఏలో పెసలు, మినుములు, రాగులు, వేరుశనగ విక్కలు 90 శాతం సబ్సిడీతో ఐటిడిఏ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి నవ్య తెలిపారు. ఈ రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోపరుచుకొని ఆరుతడి పంటలు, మెట్ట పంటలను బాగా పండించుకుని అర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రోషి రెడ్డి ఏవో విజయరాణి, పిఎఓ హరికృష్ణ ఏఓ తిలక్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర

షెడ్యూల్డ్ కులాల రోస్టర్ పాయింట్ల తనిఖీ

విశాలాంధ్ర - విజయనగరం : జిల్లాలో షెడ్యూల్డ్ కులాల వారికి అమలు చేస్తున్న రోస్టర్ పాయింట్ల ను అసెంబ్లీ కమిటీ ప్రతినిధులు శాఖల వారీగా తనిఖీ చేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కమిటీ ప్రతినిధులుగా విచ్చేసిన అసిస్టెంట్ సెక్రటరీ ఈశ్వర రావు, ఎస్.ఓలు వెంకటేశ్వర్లు, ప్రసాద్ పలు శాఖలకు చెందిన రికార్డ్ లను పరిశీలించి రోస్టర్ పాయింట్లను తనిఖీ చేశారు. రికార్డ్ల పరిశీలనలో గుర్తించిన అంశాలను కమిటీ ముందు పెట్టడం జరుగుతుందని అసిస్టెంట్ సెక్రటరీ తెలి పారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ గణపతి రావు, సోషల్ వెల్ఫేర్ డిడి సుధాకర్ రావు, డి.ఆర్.డి.ఏ పి.డి కల్యాణ చక్రవర్తి, పలు శాఖల పర్యవేక్షకులు, సీనియర్ అసిస్టెంట్లు. పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : మార్గశిర శుక్లపక్ష షష్ఠి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి జన్మదినం. అనగా ' శ్రీ సుబ్రమణ్య షష్ఠి' అని పిలుస్తారు. భక్తుల సర్వసమస్యలను పోగొట్టి కాంతులను ప్రసాదించే కార్తికేయుని' గా పేరు గాంచినట్లు శ్రీ సుబ్రహ్మణ్య ఉపాసకులు కర్రి వెంకటరమణ సిద్ధాంతి అన్నారు. పూల్ బాగ్ లక్ష్మి గణపతి కాలనిలో వేంచేసియున్న శ్రీ వల్లీదేవసేన సుబ్రహ్మణ్య స్వామి వారి దేవాలయం వద్ద మంగల వారం సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు నిర్వహించారు. భక్తులు శరవణం భవః..శరవణం భవ అంటూ కీర్తిస్తూ స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం 4 గంటల నుండి ప్రత్యేక అభిషేకములు,పూజలు నిర్వహించారు.సుమారు 15 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బేతా కృష్ణారావు,కార్యదర్శి శ్రీనివాస్ గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు అచ్చిరెడ్డి పర్యవేక్షణలో భక్తులకు క్యూలైన్లు, మంచినీటి సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో కమిటీ సభ్యులు డి. శ్రీనివాసరావు, వారణాశి సతీష్ కుమార్, చిలకలపూడి పైడిరాజు, ఆవాల దానయ్య, ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ,అగస్త్య శర్మ,కన్నబాబు, ఆర్.వి.పంతులు, రామకృష్ణ, నారాయణమ్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్ అన్నారు. నెల్లిమర్ల మండలం కొండవెలగాడలో ఓటర్ల చేర్పులు, తొలగింపులపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కడగల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన యువతను ఓటర్లగా చేర్పించాలని సూచించారు. అలాగే మరణించిన ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగించాలని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ జిల్లా నాయకులు సువ్వాడ రవిశేఖర్, నాయకులు గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, పోతల రాజప్పన్న, అవనాపు సత్య నారాయణ, బెల్లాన రాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జండర్ క్యాంపైన్‌పై గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు

విశాలాంధ్ర - గంట్యాడ : గంట్యాడ మండలంలో గ్రామ స్థాయిలలో జరుగు తున్న జండర్ క్యాంపైన్లో భాగంగా కరకవలస గ్రామంలో వైయస్సార్ క్రాంతి పథకం ఏపిఎం శ్రీనివాసరావు హాజరై గ్రామస్థాయిలో ఎస్ హెచ్ జి సభ్యులు పురుషులు బాలురు బాలికలు యువకులు సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్లు సిఆర్పిలు మరియు వాలంటీర్లతో కలిసి గ్రామ సభలు నిర్వహించడం జరిగింది సభలలో చర్చ సమస్యలు గుర్తింపు కే స్టడీస్ మరియు పరిష్కార మార్గాలు మొదలగు వాటిపై చర్చించడం జరిగింది.

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్‌ను కలిసిన ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : విజయనగరం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్ ను ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తదితరులు మంగళవారం కలిశారు. మంత్రి చేపట్టిన హౌసింగ్ సమీక్షలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు స్థానిక విలేకరులతో ఫోన్లో మాట్లాడుతూ ఎస్.కోట నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న గృహ నిర్మాణాల ప్రగతి, సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం అయిన ఇళ్ల వివరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.

ఘనంగా డా. ఖలీల్‌బాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక సూఫీ పుణ్య క్షేత్రం హజరత్ ఖాదర్ వలీ బాబా దర్గా, దర్బార్ షరీఫ్ ముతవల్లి(ధర్మకర్త), ఆస్థాన్ ఏ తాజ్ ఖాదరియా(ఏటికే) సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, అలుపెరుగని అన్నదాత హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా ప్రియ తనయులు, ప్రముఖ సామాజిక సేవకులు డాక్టర్ మహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ సాబ్రీ(ఖలీల్ బాబు) పుట్టిన రోజు వేడుకలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా సోమవారం అర్ధరాత్రి ఖలీల్ బాబు పెద్ద కుమారుడు అహ్మద్ బాబు, బాబా సేవిక, ప్రేమిక బృందంతో కలిసి ఆయనకు పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని చాటుకున్నారు. మంగళవారం ఉదయం ఏటికే వెలుగు వృద్ధాశ్రమంలో పుష్పగిరి కంటి హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత కంటి విద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సీతం విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ శశి భూషణ్ రావుతో కలిసి ఖలీల్ బాబు ప్రారంభించారు. బాబామెట్ట పరిసర ప్రాంతాల నుంచి వందల మంది ప్రజలు వచ్చి ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారు. అదేవిధంగా పరిసర ప్రాంతాల్లోని నిరుపేదలకు, వృద్ధులకు ఖలీల్ బాబు తన సేవా కార్యక్రమాల్లో భాగంగా దుప్పట్లు, వస్త్రాలను పంపిణీ చేశారు. ఏటికే వెలుగు ఆశ్రమంలోని వృద్ధులకు, వైద్య శిబిరానికి విచ్చేసిన వారికి, డబుల్ కాలనీలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులకు, ఉపాధ్యాయులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థినులు ఖలీల్ బాబుకి శుభాకాంక్షలు తెలపగా, ఆయన విద్యార్థినులకు ఆశీర్వ చనాలు అందించారు. బాగా చదువుకుని ఉన్నతంగా రాణించాలని, తల్లిదండ్రులను ఆరాధించాలి, గురువులను పూజించాలని వారికి హిత బోధ చేశారు. ఈ కేజీబీవీ విద్యార్థినుల్లో పోటీతత్వంను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో పది, ఇంటర్ అకడమిక్ ఫైనల్ పరీక్షల్లో టాపర్ గా నిలిచిన వారికి తమ సంస్థ ద్వారా సత్కరిస్తూ, మంచి బహుమతిని కూడా ఇస్తామని ఖలీల్ బాబు ప్రకటించారు .ఈ ప్రకటనలతో అక్కడి విద్యార్థినులు, ఉపాధ్యాయులు తమ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం దర్బార్లో ఖలీల్ అభిమానులు ఆయనచే కేక్ కటింగ్ లు చేయిస్తూ తమ సంతోషాన్ని పంచుకున్నారు. సాయంత్రం స్థానిక ప్రజలకు, తన ఆత్మీయులు, అభిమానులు, ప్రేమికులకు ఖలీల్ బాబు అన్న సమారాధన నిర్వహించి తన ఆప్యాయత అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఖలీల్ బాబు మాట్లాడుతూ, భక్తిని మించి భక్తి సామాజిక సేవా మార్గమని, సాటి మనిషికి నిస్వార్థంగా చేతనైన సాయం అందించడమే భగవం తునికి ఇష్టమైన మార్గమని అన్నారు. తన తండ్రి అతావుల్లా బాబా వారు 65 ఏళ్ళు నిర్విరామంగా సామాజిక సేవా మార్గంలో పయనిస్తూ తమకి మార్గ దర్శకులుగా, దిశా నిర్దేశకులుగా నిలిచారని కొనియాడారు. బాబా చూపిన సేవా మార్గంలోనే తమ శాశ్వత కాలం పయనించాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు ఖలీల్ స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో ఏటికే కార్యదర్శి విజయ భాస్కర్, గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

డెంకాడలో మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర - డెంకాడ : డెంకాడ సచివాలయం వద్ద పీఏసీఎస్ ఛైర్మన్ రోగలి కనక సింహాచలం ఆధ్వర్యంలో సోమవారం విజయనగరం ఇండియన్ దంత వైద్యశాల వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి డాక్టర్ మురిపాల్ బాలాజీ ఆధ్వర్యంలో గ్రామంలోని దంతాలకు సంబంధించిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పతివాడ గౌరీ డాక్టర్లు రవిచంద్ర సునీత గ్రామ నాయకులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలపై శిక్షణా శిబిరం

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు త్యాడ రామకృష్ణారావు (బాలు) ఆధ్వర్యంలో మంగవారం ఉదయం స్థానిక బాలాజీ జంక్షన్ వద్దనున్న డాక్టర్ బి.ఆర్.అంబేత్కర్ సామాజిక భవనంలో నాయకత్వ లక్షణాలపై శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిలుగా ప్రముఖ సంఘసేవకులు, రఘు కాలేజ్ ప్రొఫెసర్, డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాస్టారు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, మరియు మరో సీనియర్ నాయకులు ఏర్నాగుల చక్రవర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ ఏ.ఎస్. ప్రకాశరావు మాస్టారు శిక్షణా శిబిరానికి వచ్చిన సభ్యులనుద్దేసించి మాట్లాడుతూ నాయకత్వం అంటే రాజకీయ పార్టీలోను,లేదా ఏ సంస్థల్లోనైనా సహనంతో, ఓర్పుతోను, అహంకారం లేకుండా, కులాలకు,మతాలకు అతీతంగా, సమానంగా అందరినీ కలుపుకొని,వారి మనమీద ఉంచుకొనే నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు ఆత్మస్థైర్యంతో ముందుకు నడిపించడమే నాయకత్వమని, నేను అని కాకుండా మనంఅనే నినాదంతో మన ఎదుగుదలతో పాటు మనల్ని నమ్ముకున్న వారిని కూడా ఎదగడానికి అవకాశం కల్పించాలని,కొందరు ఎవరినీ ఏదగనివ్వకుండా కులాల వారీగా, వర్గాల వారీగా విభజించి పాలిస్తూ పబ్బం గడుపుకొడానికి మనలో మనకు తగువులు పెట్టిన తంపుల మారిలు తగులుతుంటారని అటువంటివారికి సంస్థలు నడపడానికైనా,రాజకీయాల్లో నాయకత్వం చేయడానికైనా పనికిరారని అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు మాట్లాడుతూ నాయకత్వం అంటే ముఖ్యంగా క్రమశిక్షణ,ప్రవర్తన కలిగి ఉండాలని, మెగాభిమానులు అందరూ నాయకులుగా మారడానికి సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు రౌతు సతీష్, కోయ్యాన లక్ష్మణ్ యాదవ్, లోపింటి కళ్యాణ్, ఏంటి రాజేష్, పత్రి సాయి కుమార్, కందివలస సురేష్, సూరిబాబు, బూర రమణ, పవన్,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల కన్వీనర్లు బూత్ కమిటీల ఏంపిక

విశాలాంధ్ర - వేపాడ : నేడు వేపాడ మండలం బూత్ కమిటీలు కన్వీనర్లు ఏంపిక చేయడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు గొంప వేంకటరావు అన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు లక్కవరపుకోటలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, శృంగవరపుకోట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో వారి గృహము నందు వేపాడ మండల బూత్ కమిటీ, క్లస్టర్లు, మరియు యూనిట్ కన్వీనర్లు ఎంపిక జరుగుతుందని వేపాడ మండలంలో గల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరుతున్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై అవగాహన

విశాలాంధ్ర - బెలగాం : స్థానిక బెలగాంలో గల మహాత్మ జ్యోతి భాపూలే గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం జిల్లా ఇమ్యునైజేషన్ ఇంఛార్జి అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. రక్తహీనత, సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత, రోగనిరోధక శక్తి, పౌష్టికాహారం వాటిపై వివరించారు. ముఖ్యంగా రక్తహీనతను గుర్తించడం, లక్షణాలు, నివారణ చర్యలు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల ఆవశ్యకత గూర్చి వివరించి లక్షణాలు గుర్తించిన విద్యార్థులకు వైద్య సిబ్బంది హీమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. విద్యార్థుల యొక్క ఆరోగ్య నివేదిక లైన హీమోగ్లోబిన్ శాతం, బరువు, అనారోగ్య సూచనలు ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేసి పర్యవేక్షణ చేయాలని వసతి గృహ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. లక్ష్మణబాబు, సూపర్ వైజర్ పుష్ప, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సోంపురంలో జగనన్నకాలనీకి స్థల పరిశీలన

విశాలాంధ్ర - వేపాడ : మండలం లోని సోంపురం గ్రామంలో జగనన్నకాలనీకి ఇళ్ల నిర్మాణం కోసం స్థానిక ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు సారథ్యంలో మంగళవారం స్థల పరిశీలన చేసారు. గ్రామ సమీపంలోనర్సిపల్లి మెట్ట వద్దగల రాతి పడుకుని పరిశీలించిన ఎంపీపీ సత్యవంతుడు, గ్రామ సర్పంచ్ మురుపిండి గంగరాజు, తహశీల్దార్ కృష్ణం రాజు, ఎంపిటిసి ఆకుల సత్తిబాబు తదితరులు అక్కడి రాతిని తొలగించే సాధ్య సాధ్యాలపై చర్చలు జరిపారు. ఈ స్థలాన్ని చదును చేయగలిగితే ఇక్కడి లబ్ధి దారులకు దాదాపుగా 26 జగనన్న ఇళ్లను నిర్మించడానికి అవకాశం ఉందని తహ శీల్దార్ కృష్ణంరాజు వెల్లడించారు. ఈ పరిశీలనలో వైస్ ఎంపీపీ అడపా ఈశ్వర రావు, సింగరాయి సర్పంచ్ నిరుజోగి వెంకట రావు , బొద్దు శ్రీను, గ్రామ రెవెన్యూ అధికారి అప్పల రాము తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణంలోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ప్రాథమిక మరియు ఎలిమెంటరీ పాఠశాల్లో మధ్యాహ్న భోజనం నిర్వహణ పై మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు విద్యార్థినులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని జగనన్న గోరుముద్ద గా మార్చి రోజువారీ పెట్టవలసిన మెనూని సోమవారం నుంచి శనివారం వరకు ఏ రోజు ఏ భోజనం పెడుతున్నారు అని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అలానే ఉపా ధ్యాయల హాజరు పట్టికను పరిశీలించారు. మరియు నాడు - నేడు పథకం ద్వారా కోటి రూపాయలతో నూతనంగా నిర్మింస్తున్నటు వంటి అదనపు తరగతి గదుల నిర్మాణ పనులని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట 31వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి చొడిగింజల రాజ్ గోపాల్ నాయుడు మున్సిపల్ మేనేజర్ శివ ప్రసాద్, ఆర్ఐ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలం నిర్వహణ

విశాలాంధ్ర - సీతానగరం : స్థానిక పోలీస్ స్టేషన్లో గతంలో వివిధ కేసుల్లో పట్టుబడిన ఆరు మోటార్ సైకిళ్ళను జిల్లా ఎస్పి ఆదేశాలు మేరకు మంగళవారం నిర్వహించారు. డి టి ఎఫ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ సమక్షంలో నిర్వహించి వేలం పాట నిర్వహించామని ఎస్ ఐ నీలకంఠం చెప్పారు.

క్రీడలతో యువతకు బంగారు భవిష్యత్తు : ఎంపీ బెల్లాన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : క్రీడల ద్వారా యువతకు బంగారు భవిష్యత్తు లభి స్తుందని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పేర్కొన్నారు. గ్రామీణ యువతలో దాగిఉన్న నైపు ణ్యాన్ని వెలికితీసేందుకే జగనన్న క్రీడా సంబరాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఇలాంటి క్రీడల్లో జిల్లా యువత భాగస్వామ్యం కావటం ద్వారా మంచి భవి ష్యత్తును పొందాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాం క్షించారు. క్రీడలకు తగిన ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని, తన వంతు సహకారం కూడా అందిస్తానని ఎంపీ పేర్కొన్నారు. సీఎం కప్ పేరుతో రాజీవ్ మైదానంలో ఈ నెల 29, 30వ తేదీల్లో జరగబోయే జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ సురేష్ బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తోందని, ఇది వరకు వివిధ సందర్భాల్లో క్రీడా పోటీలను నిర్వహించిందని గుర్తు చేశారు. క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రోత్సాహం ఫలితంగా ఇప్పటికే జిల్లా నుంచి పలువురు క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించారని ఎంపీ పేర్కొన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని భావితర క్రీడాకారులు కూడా జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లా నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే క్రీడా కారులు వ్యక్తిగతం తగిన సహాయ, సహకారాలు అంది స్తానని ఎంపీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్య క్రమంలో భాగంగా ముందుగా పోటీలకు సంబం ధించిన బ్రోచర్స్ ఆవిష్కరించారు. కార్య క్రమంలో నగర మేయర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతి, జిల్లా కబడ్డీ అసోషియేషన్ ప్రెసిడెంట్ కౌశిక్, జిల్లా యువజన అధికారి విక్ర మాధిత్య, సెట్విజ్ సీఈవో రామానందం, డీఎస్డీవో అప్పలనాయుడు, వివిధ క్రీడా సంఘాల ప్రతి నిధులు, సభ్యులు పాల్గొన్నారు.

ఎంవీజీఆర్‌లో క్రియేటివ్ టాక్ సెషన్

విశాలాంధ్ర - డెంకాడ : ఎఫ్.వై.ఎఫ్.పీ - ప్రాజెక్ట్ సేతు, ఐ.ఐ.సి సంయు క్తంగా క్రియేటివ్ టాక్ సెషన్‌ను మంగళవారం నిర్వహించారు. ప్రాజెక్ట్ సేతు 2022లో భాగంగా, ఎఫ్.వై.ఎఫ్.పీ- ఎం.వి.జి.ఆర్ యూనిట్ ఇన్స్టి ట్యూట్ ఇన్నోవేషన్ సెల్ సంయుక్తంగా సృజనాత్మక చర్చ,షేరింగ్ సెషన్‌ను నిర్వహించింది. ఈ సెషన్ కు రిసోర్స్ పర్సన్‌గా యుఎస్ఎలోని వర్జీనియా టెక్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇన్‌స్టిట్యూట్ రీసెర్చ్ సైంటిస్ట్ , పూర్వ విద్యార్థి డా. రాజారామ్ భగతులని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా రాజారామ్ హ్యూమన్ ఫ్యాక్టర్స్ ఇంజినీరింగ్ గురించి చర్చించారు. బి.టెక్ నుండి పిహెచ్‌డి వరకు తన ప్రయాణం, అనుభవాలను పంచుకున్నారు. యుఎస్ఎలో రవాణా రంగంలో అమలు చేసిన, పూర్తి చేసిన వర్జీనియా టెక్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇన్‌స్టిట్యూట్ అధునాతన సాంకేతికత పనులను, తాను పాల్గొన్న మూడు అధునాతన ఇన్నోవేషన్ ప్రాజెక్ట్‌ల గురించి క్లుప్తంగా మాట్లాడారు. "మీ గొప్ప ఆలోచనను మీరు కమ్యూనికేట్ చేయలేకపోతే, అది పనికిరానిది", అతను విద్యార్థులను వారి ఆలోచనలను వ్యక్తప రచమని ప్రోత్సహించారు. అతను తన ప్రయా ణంలో నేర్చుకున్న తన ఎపిఫనీ మరియు పాఠాలను పంచుకున్నారు మరియు ఈ పోటీ ప్రపంచంలో ఎదగడానికి విద్యార్థులను వారి గొప్ప ఆలోచనలను వ్యక్త పరిచేలా ప్రేరేపించారు. విద్యార్థులు రాజారామ్‌తో చురుకుగా పాల్గొని, సంభాషించారు .ఇంజినీరింగ్ యొక్క ఆవిష్కరణ మరియు ప్రస్తుత అధునాతన సాంకేతికతలపై వారి సందేహాలను రాజారామ్ నివృత్తి చేశారు. ఎం.వి.జి.ఆర్ ఇన్స్టి ట్యూట్ ఇన్నోవేషన్ సెల్ కన్వీనర్, డా. ప్రవీణ్ కల్లా పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులతో పరస్పర చర్యలు, వారి ప్రయాణం, అనుభవాల ప్రాము ఖ్యతను నొక్కి చెప్పారు. ఇటివంటి సెషన్ లు ప్రస్తుత విద్యార్థులకు ప్రపంచంలోని ఉద్యోగ అవసరాలకు వారిని నిజంగా ప్రేరేపించేలా మరియు సంసిద్ధతను కలిగించేలా చేస్తాయని పేర్కొన్నారు.ఈ సెషన్‌కు, ఎఫ్.వై.ఎఫ్.పీ కన్వీనర్, శ్రీ కె.ఎస్.ఎన్ రాజు, ఎఫ్.వై.ఎఫ్.పీ వాలంటీర్లు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర -శృంగవరపుకోట : ఎస్.కోట దారగంగమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో జరిగిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైస్ ఎంపీపీ సుధా రాజు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కళ్యాణోత్సవ పూజల్లో జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకట రమణ, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, పుణ్యగిరి దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, వైస్ సర్పంచ్ మోపాడ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ పార్వతి, సీతంపేట చింతల మూర్తి, నాగరాజు, మోపాడ కోటి, కదారి అప్పయ్య, జయ శంకర్, సూరిబాబు, రంగా, ధర్మవరం సుధీర్, పలువురు ట్రస్ట్ సభ్యులు, అర్చకులు ఎ.రాజగోపాల్, కార్యనిర్వహణాధికారి కె.నాగేంద్ర, పురోహితులు భాస్కరశర్మ, మనోజ్, మండలానికి చెందిన పలువురు భక్తులు, పాల్గొన్నారు. అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు, వేలాది మంది గ్రామస్తులకు ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తదితరులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దంపతులతో పాటు సీనియర్ నాయకులను పుణ్యగిరి ట్రస్టు బోర్డు చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ ఘనంగా సన్మానించారు.

రైతులకు చేరువలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

విశాలాంధ్ర - వేపాడ : రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటను అమ్ముకునేందుకు వీలుగా రైతులకు చేరువలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అన్నారు. మండలంలోని సోంపురం గ్రామ సచి వాలయంలో మంగళవారం ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే సోంపురం గ్రామంలో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.సింగరాయి, సోంపురం సచివాలయాల పరిధిలో 900 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగే అవకాశం ఉందన్నారు. ఈ ధాన్యం కొనుగోలు సేకరణకు ఒక టేక్నికల్ అసిస్టెంట్, గ్రామ వ్యవసాయశాఖ అసిస్టెంట్, ముగ్గురు గ్రామ వాలంటీర్లను కలిపి ఐదుగురు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి దొగ్గ సత్యవంతుడు మాట్లాడుతూ రైతులు నష్టపోకుండా రైతులను చైతన్యపరచాలని ఆయన అన్నారు. అలాగే గ్రామంలోని ట్రాక్టర్లు,టాటా ఏసీలు, బొలెరోలు, లారీలకు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ముందుగా వాలంటీర్ రైతు వద్దకు వెళ్లి శాంపిలను తీసుకువెళ్లి టీ.ఎ.కు అందజేస్తారని పరిశీలించి, ధాన్యం తూకం వేసి మిల్లర్లకు తరలిస్తారని, రైతు తూకం వేసేవరకు తన బాధ్యతగా ఉండాలని తర్వాత మిగతా బాధ్యత అంతా సిబ్బందిపైనే ఉంటుందన్నారు.ధాన్యం అమ్మకంలో రైతు పాత్ర అసలు ఉండదని, అమ్మిన 21 రోజుల్లో రైతు ఖాతాలో సొమ్ము జమ చేయబడుతుందన్నారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయాదికారి సి.బి.యశ్వంతరావు మాట్లాడుతూ ధాన్యం తరలించే వాహనాలకు 0-8 కిలోమీటర్ల వరకు 1 టన్నుకు గాను 295 రూపాయలు,అలాగే 0-20 కిలోమీటర్లకు 1895 రూపాయలు, 40-80 కిలోమీటర్లకు 3745 రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన తెలిపారు. గ్రామ సర్పంచ్ మురిపిండి గంగరాజు అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.కృష్ణంరాజు, సి.హెచ్.డి.టి రామకృష్ణ, అగ్రికల్చర్ ఏవో సి.బి యశ్వంతరావు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, సోంపురం ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ (సత్తిబాబు), ఉప సర్పంచ్ గేదెల సత్య రావు,వైసిపి నాయకులు సత్యం నాయుడు, బొద్దు శ్రీను, అప్పలనాయుడు, సచివాలయ సిబ్బంది, అగ్రికల్చర్ అసిస్టెంట్ కోమలి, పి.ఎ.సి.ఎస్ సీఈవో అప్పారావు,వాలంటీర్లు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - తెర్లాం : బాడంగి : బాడంగి మండల కేంద్రంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా బాడంగి ఎంపిపి భోగి. గౌరీ, జెడ్పీటీసీ పెద్దింటి రామారావు, ఎంపిపి ప్రతినిధి తెంటు మధుసూదన రావు, వైస్ ఎంపిపి, ఎండిఓ ఆక్కారావు, తహశీల్దార్ పాల్గొన్నారు. 25 పంచా యితీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ డెవలప్మెంట్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపిపి మాట్లాడుతూ మీ గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు ఎంపిటిసిలు ఏఏ సమస్యలు ఉన్నాయో ఆ సమస్యల పై ఈ సమావేశం లో మాట్లాడాలని కోరారు. అలాగే రెవెన్యూ, అగ్రికల్చర్, విద్యుత్, పంచాయితీ రాజ్, భవన నిర్మాణ శాఖ, పశువైద్య శాఖ అన్ని శాఖ ల అధికారులకు మీ సమస్యలను ఈ సమావేశం లో వివరించాలి అని అన్నారు. పలు గ్రామ పంచాయతీ ల నుంచి ప్రతిపక్ష టిడిపి పార్టీ సర్పంచ్‌లు ఎంపిటిసి లు గ్రీన్ అంబాసిడర్స్‌కు మా పంచాయితి నిధుల నుంచి సర్పంచులమి జీతాలు ఎందుకు ఇవ్వాలని, అసలు గ్రీన్ అంబాసిడర్స్ మాకు అవసరం లేదని, మేము జీతాలు పెట్టేది లేదని మా సర్పంచ్‌లుపై భారం ఎందుకు పెడతారని ఆందోళన చెందారు. అలాగే సచివాలయం సిబ్బంది ఎవ్వరూ మా మాట వినడం లేదని అలాంటప్పుడు మేము సర్పంచ్‌లుగా ఎందుకు కొనసాగాలని ఈ సభలో పలువురు సర్పంచ్‌లు విమర్శించారు. ఈ సమస్యపై జెడ్పీటీసీ పెద్దింటి రామారావు మాట్లాడుతూ ఈ సమస్యను కలెక్టర్ దృష్టిలో పెడతామని, సర్పంచ్‌లు అంత ఏకగ్రీవంగా వివరణ రాసి సంతకాలు పెట్టిన గ్రీన్ అంబాసిడర్స్ కు జీతాలు మేము పెట్టలేమని తీర్మానం రాసి సర్పంచ్లు ఇవ్వ మని, మా మీద చిందులు వేస్తే మేము ఎం చేయగలమని, మీరు ఇచ్చే తీర్మానం కలెక్టర్ దృష్టిలో పెడతామని జెడ్పిటిసి ఈ సమావేశం లో వివరించారు. అలాగే మండలంలో వివిధ గ్రామ పంచాయితీలకు 4 కోట్ల 13 లక్షలు సిమెంట్ రోడ్‌లు, కాలువలు, భవనాలకు ఇతరెత్ర గ్రామాల అభివృద్ధి పదకాల కోసం మంజూరు అయ్యాయి అని సెక్రెటరీ లు గ్రామ సర్పంచ్‌లు కలిసి అకౌట్ లు ద్వారా నిధులు కర్చుపెట్టాలని, దానికి సంబందించిన ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఈ సమావేశంలో జెడ్పీటీసీ రామారావు సభ్యులను కోరారు.

ప్రతీగింజ కొనుగోలు బాధ్యత ప్రభుత్వానిదే

విశాలాంధ్ర - జామి : రైతులు పండించి ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసే బాధ్యతను తీసుకుందని, ఈవిషయంపై ప్రత్యేక విదానాలను రూపొందించడం జరిగిందని జెడ్పిటిసి గొర్లె సరయు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వ్యవసాయశాఖ ఆద్వర్యంలో సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు ధాన్యం కొనుగోలు విదానంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో వ్యవసాయాధికారి పి. కిరణ్ కుమార్ కొనుగోలు ప్రక్రియ ప్రజాప్రతినిధుల పాత్రపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసితో పాటు ఎంపిపి ఎస్.అరుణ ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ గతంలో కన్నా ఈసారి మరింత పకడ్బందీగా కార్యక్రమాన్ని చేపడుతున్నారని అన్నారు. ఆర్‌బికెతో పాటు గ్రామాలలో ఎంపిక చేసిన వలంటీర్లు సేవలను వినియోగించుకోవడం జరుగు తోందన్నారు. రైతులు దళారుల వద్దకు, మిల్లుల వద్దకు వెళ్ళనవసరం లేదన్నారు. ఆన్‌లైన్ చేయించుకున్న అందరి రైతుల పంటను నాణ్యతను పరిశీలన చేసి నేరుగా తరలించడం జరుగుతుందన్నారు. ఎవో మాట్లాడుతూ ధాన్యం రవాణాకు సంభందించి పిఎసిఎస్, ఎఫ్‌పివో వాళ్ళే వాహనాలను ఏర్పాటు చేస్తారన్నారు. రైతులు తమ సొంతంగా రవాణా పెట్టుకుంటే వాళ్ళకి ప్రభుత్వ నిభందనల మేరకు ధాన్యం సొమ్ముతో పాటు 21 రోజుల్లో రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.సతీష్, డిప్యూటీ తహశీల్దార్ సునీత, వైస్ఎంపిపిలు ఎన్నింటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న గోరుముద్ద' పరిశీలన



విశాలాంధ్ర - గుర్ల : మండలంలో పాటశాలలో జగనన్న గోరుముద్దలు పథక ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ శ్రీ కేసలి అప్పారావు పరిశీలించారు. ఈ సంధర్భంగా అప్పారావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారుఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన మధ్యాహ్న భోజన పథకంను పటిష్ఠంగా అమలు చేస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు మరియు పాటశాలల్లో నాణ్యమైన సమతుల్య పౌష్ఠిక ఆహారంను అందిస్తు న్నారని, వాటినీ బాలలకు అందించడంలో,అమలులో ఏటువంటి లోపాలు లేకుండా చూడాల్సిన బాధ్యత పాటశాల కమిటీలు, గ్రామ స్థాయి సచివాలయం సిబ్బంది, పాటశాల ప్రధానోపాధ్యాయులు పై ఉందని సూచించారు. ప్రభుత్వము పిల్లలు విషయంలో అధిక ప్రాధాన్యతను ఇస్తూ విద్యా మరియు వైద్యం కోసం అధిక నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. బాలల యొక్క చదువు,వైద్యం విషయంలో తల్లి దండ్రులు కు భారం కాకుండా ప్రభుత్వము అన్ని రకాలుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తోందనీ తెలిపారు. అమ్మ ఒడి, విద్యా కానుక, నాడు నేడు, వసతి దీవెన, విద్యా దీవెన, కంటి వెలుగు మొధలగు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి ఎస్ భాను ప్రకాష్, సర్పంచ్, మహిళా పోలీస్, వెల్ఫేర్ అసిస్టెంట్, పాటశాల కమిటీ, హెచ్ ఎం.వడ్డాది అప్పారావు, ఉపాద్యాయ సిబ్బంది ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నాణ్యత పరిశీలన

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని సూరమ్మపేట గ్రామంలో ధాన్యం నాణ్యతను మండలవ్యవసాయ అధికారి అవినాష్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలన చేశారు. రైతులకు పలు సూచనలు చేశారు. ముమ్మరంగా వరిచేలు కోతలు అవుతున్నందున రైతులు రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి గోనె సంచులు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతులు, విఏఏ ఆమని పాల్గొన్నారు.

కూరాకుల కులం అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : కూరాకుల కులం అభ్యున్నతికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే మంగళవారం మండలంలోని చిన్న బండపల్లి గ్రామ సమీపములగల తోటలో కూరాకుల కులముల ఆత్మీయ కలయిక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ నాడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కూరాకుల కులంకు గుర్తింపు లభిస్తే నేడు వారి తనయుడు వైయస్ జగన్ గారి ప్రభుత్వంలో పూర్తి స్థాయిలో గౌరవం లభించిందన్నారు ముందుగా కూరాకుల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్లు, పెద్దలు మాట్లాడుతూ ప్రాంతంలో ఏ కులానికి దక్కని గౌరవం కూరాకుల కులానికి దక్కింది అని అది ఎలా అంటే ప్రతి కులానికి ఒక్కొక్క స్టేట్ డైరెక్టర్ పదవి వస్తే కేవలం మన కులానికి మాత్రమే రెండు స్టేట్ డైరెక్టర్ పదవులు మన నియోజకవర్గంలో లభించడం దాని వెనుక మన ఎమ్మెల్యే గారి కృషి ఉండటం మన కులం అదృష్టమని సభాముఖంగా పెద్దలు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వేదిక ద్వారా మీ అందరినీ కలుసుకొని మీ ప్రతి ఒక్కరి సమస్యను ఆలకించి, మీ కులానికి ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలానే ఈవేదికపై పెద్దలు కోరిన విధంగా పండించిన కూరగాయలను మార్కెట్కు చేరవేసేందుకు గాని, కూరగాయలు పండించేందుకు అవసరమైన మోటార్లు, విద్యుత్, పరికరాలు వంటి వాటిని ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించేందుకు తన వంతుగా కృషి చేయడం జరుగుతుందని, అలానే మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి సహితం తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అనంతరం తమ ఆహ్వానాన్ని కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కుల సంఘం డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, పెద్దలు అంతా కలిసి పూలమాలలు, సాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కూరాకుల కులానికి చెందిన స్టేట్ డైరెక్టర్లు కర్రి రమణమ్మ, పాతిన తిరుపతిరావు, ప్రజా ప్రతినిధులు వైస్ సర్పంచ్ వర్రి శ్రీనివాసరావు, కుల పెద్దలు బొబ్బిలి కోట పెదరాములలు, గోపి కృష్ణ, జామి లక్ష్మీ నారాయణ, మామిడి శ్రీను, అప్పారావు మాస్టారు, కొండేటి గురువులు, ఇతర గ్రామాలకు చెందిన కూరాకులా సంఘం పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - నెల్లిమర్ల : నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో వృద్ధులకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, సర్పంచి పతివాడ అప్పన్న చేతుల మీదుగా ఈ దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రకాష్ సిల్క్ అధినేత ఉప్పు ప్రకాష్ రావు గత నాలుగు ఏళ్లుగా గ్రామంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. వారికి గ్రామస్తులు తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఆయన వ్యాపారం దిన దినాభివృద్ధి చెంది మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉప్పు ప్రకాష్ మేనల్లుడు నాగరాజు, నాయకులు రెడ్డి సన్యాసినాయుడు, లక్ష్మణరావు, నడిపేన రాము, పతివాడ రాజారావు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద పథకం పరిశీలన

విశాలాంధ్ర - తెర్లాం : మండలం లో మంగళవారం వియజరాంపురం గ్రామం ఎంపియుపి స్కూల్ ను పరిశీలించిన ఎం ఈ ఓ జే.తిర్థాధ్. ఈ కార్యక్రమం లో జగనన్న గొరుముద్ద పథకంను ఆహార నాణ్యతను పరిశీలించారు. మరుదొడ్లు ను ,విద్యార్థులు యొక్క అకాడమిక్స్ లెవెల్ ను రికార్డ్ లు ను పరిశీలించారు.అలాగే స్కూల్ లో కంప్లైంట్ బాక్స్ ను, టోల్ ఫ్రీ నెంబర్ ను, నాడు నేడు పనులు తీరును మరియు తదితర అంశాలను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.

నేడు 4వ విడత జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : జగనన్న విద్య దీవెన 4వ విడత నిధులను బుధవారం విడుదల చేయడం జరుగుతుందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఎం. గయాజుద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో చదువుతున్న ప్రతి పేద విద్యార్థి చదువుకు అయ్యే పూర్తి ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. అర్హత కలిగిన ప్రతి విద్యార్థి తల్లుల బ్యాంక్ ఖాతాలో నగదు జమ అవుతుందన్నారు. తల్లి మరణించినట్టయితే నగదు మొత్తం విద్యార్థి యొక్క సంరక్షకుడి బ్యాంక్ ఖాతాలో జమవుతుందని వివరించారు. జిల్లాలో 22,472 మంది వివిధ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లులు యొక్క బ్యాంక్ ఖాతాలో రూ.11,65,75,221 కోట్లను జమ చేస్తామన్నారు. జిల్లాలో 13,938 మంది బిసి విద్యార్థులకు రూ.7,68,14,344/-, 4887 మంది ఎస్టీ విద్యార్థులకు రూ.1,97,11,043/-, 2,727 మంది ఎస్సీ విద్యార్థులకు రూ. 1,36,00,190/-, 671 మంది ఈబిసి విద్యార్థులకు రూ.45,59,445/-, 209 మంది కాపు విద్యార్థులకు రూ. 15,78,261/-, 30 మంది ముస్లిం విద్యార్థులకు రూ.2,43,167/-, 10 మంది క్రిస్టియన్ విద్యార్థులకు రూ.68,771 లను తల్లుల ఖాతాలో జమ చేస్తారని పేర్కొన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో 6,229 మంది విద్యార్థులకు గాను రూ.3,51,16,858, సాలూరు నియోజకవర్గంలోని 4,330 మంది విద్యార్థులకు గాను రూ.2,28,43,609, కురుపాం నియోజకవర్గం లోని 5,916 మంది విద్యార్థులకు గాను రూ.2,99,31,813, పాలకొండ నియోజకవర్గం లోని 5,997 మంది విద్యార్థులకు రూ. 2,86,82,939 విద్యార్థుల తల్లులు ఖాతాలో బుధవారం ప్రభుత్వం జమ చేస్తుందని వివరించారు.

ప్రభుత్వం ప్రతి ధాన్యపు గింజను కొనాలి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : ప్రభుత్వం రైతుల పట్ల చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వ మాటలు ఉత్తిత్తి మాటలని ఆం.ప్ర. రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. రైతు సమస్యలు పరిష్కరించాలని మంగళవారం పార్వతీపురం స్థానిక తహసిల్దార్ కార్యాలయం రైతులతో ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం కార్యాలయము ఉన్నతాధికారికి వినతి పత్రాన్ని అందించారు. బంటు దాస్ మాట్లాడుతూ రైతులు పంటలు పండించి తమ పొలాలలో కుప్పలు కుప్పలుగా పోగు చేసుకుంటున్న నేటికీ కొనుగోలు చేయకపోవడం దుర్మార్గమని అన్నారు వాతావరణ పరిస్థితుల వల్ల ధాన్యం పాడైపోతుందేమోనని రోడ్ల మీద ఎండబెట్టుకునే పరిస్థితి రైతుకు ఎదురవుతుందని వాపోయారు. ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ ఉన్నతాధికారులకు రైతు సమస్యలుకనిపించలేదని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు చేసిన కేంద్రాలలో చిరిగిపోయిన గోని సంచులు ఇచ్చి అధికారులు చెప్పడం హాస్యస్పందమని, మరికొన్ని సందర్భాలలో అసలు గోనెసంచులులేవని చెప్పడం విడ్డూరమని అన్నారు. మరి కొన్ని ప్రాంతాలలో రాజకీయ నాయకుల అండతో ప్రైవేట్ మిల్లర్ల%శ్రీబ% కారు చౌక బలవంతంగా కొనుక్కునే పరిస్థితి కూడా ఎదురవుతుందని దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళు న్న కనీసం ఉన్నతాధికారులు కూడా స్పందించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. తయారైన ధాన్యాని ప్రభుత్వం కొనకుండా, కళ్లంలో నిల్వచేసుకున్న రైతులు విసిగిపోయి ఎంతో కొంత ధరకు ప్రైవేటు మిల్లర్లకు అమ్మేంచాలనే ప్రయత్నంలో భాగంగానే ప్రభుత్వం ఇటువంటి కుట్ర పందుతుందని తెలుపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిరోజు రైతు దగ్గర ఉన్న ప్రతి ధాన్యాన్ని కొనాలనే ఆర్భాటం పత్రికలకు, ప్రకటనలకు మాత్రమే పరిమితం చేస్తుందని, ఆచరణలో కనీసం ఒక గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. గతంలో ధాన్యం కొనుగోలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా%% రైతులందరూ ఉద్యమించే సందర్భంలో రైతు సంఘం నాయకులను, రైతులను అరెస్టు చేసి ధాన్యం కొనుగోలు చేస్తానని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీ ప్రకారంగా నేటికీ ధాన్యం కొనుగోలు చేపట్టలేదని మాట తప్పని మడమ తిప్పని జగన్ ఈ విధానానికి సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా ప్రశ్నించారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేసి సరిపడా గోనే సంచులు ఇవ్వాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపిన సిపిఎం పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ అతి చిన్న రాష్ట్రమైన కేరళ ప్రభుత్వం రైతులకు 2800 రూ.ల చొప్పున ధాన్యం కొనుగోలు చేపడుతుంటే కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్న వైసిపి ప్రభుత్వాలు రైతుల పట్ల కుట్రపన్నీ కేవలం 2030 రూపాయలకే కొనుగోలు చేయడం అమానుషమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సంవత్సరం పాటుగా ఢిల్లీ నడిబొట్టున రైతులందరూ మద్దతు ధర ప్రకటించాలని ధర్నా చేపడితే మోడీ దిగివచ్చి మద్దతు ధర ప్రకటిస్తారని హామీ ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని, అదే రైతుల ఉద్యమ స్ఫూర్తితో జిల్లా రైతులందరూ కూడా ఉద్యమించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్బికే కేంద్రాలలో ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని రైతు ప్రతి ధాన్యం గింజ కొనేందుకు వైసిపి ప్రభుత్వం సిద్ధంగా ఉందనే ప్రకటన నేతిబీరకాయలాగా ఉందని, ఆర్.బి.కె కేంద్రాలలో గోనిసంచులు గాని, తుకువాలు గాని ఎటువంటి సౌకర్యాలు లేవని అక్కడ అధికారుల చేతులెత్తేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు గోనె సంచులు ఇచ్చి, ధాన్యం కొనుగోలు చేపట్టకపోతే సిపిఎంగా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున రైతులను సమీకరించి ఆందోళన బాట పడుతుందని ఆ తరువాత ఎటువంటి పరిణామాలు ఎదురైనా ప్రభుత్వమే దానికి బాధ్యత వహించవలసి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై. శంకర్రావు, అప్పలస్వామి, రాము, ఎ. శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్ ఏరియా గ్రామాలకు ఏజెన్సీ సర్టిఫికెట్స్ జారీ చేయాలి

విశాలాంధ్ర - సాలూరు టౌన్ : ఏజెన్సీ సర్టిఫికెట్ కోసం గిరిజన నిరుద్యోగ యువత తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన.మంగళవారం సాలూరు పట్టణం తాసిల్దార్ కార్యాలయం షెడ్యూల్ ఏరియా గ్రామాలు కు ఏజెన్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలని గిరిజన నిరుద్యోగత యువత తో నిమ్మక సింహాచలం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి సంఘ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఆదివాసి సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజనులకు అనేక విషయాలలో నష్టపోతున్నామని అన్నారు. షెడ్యూల్ ఏరియా గ్రామాలో నిరుద్యోగ యువత చాలామంది ఉన్నారని వారికి ఏజెన్సీ సర్టిఫికెట్ ఇవ్వకపోతే వారు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు గతంలో ఆరుగురికి ఏజెన్సీ సర్టిఫికెట్లు జారీ చేశారు.వారికి సర్టిఫికెట్లు మంజూరు చేసినట్లుగా మిగతా ఏజెన్సీ గ్రామాలకు కూడా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని లేకపోతే తీవ్రమైన నష్టం కలుగుతుంది అని అన్నారు. విషయానికి స్పందించి ఎమ్మార్వో రామస్వామి మీరు ఏదైతే దరఖాస్తు చేసుకున్నారో వాటిని పరిశీలించి పై అధికారికి నివేదిక పంపించి వారం రోజు గడువులో మీకు విషయాన్ని తెలియజేస్తానని గిరిజన నిరుద్యోగ యువతకు వారం రోజులు కిందట చెప్పడం జరిగింది అన్నారు. వారం రోజులు గడువు తర్వాత వస్తే అన్ని గ్రామాలకు ఏజెన్సీ సర్టిఫికెట్స్ జారీ చేయబడదు అని అంటున్నారు. సర్టిఫికెట్లు జారీ చేసినంత వరకు మా ఆందోళన కొనసాగిస్తామని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గిరిధర్ మక్కువ ఆదివాసి మండల అధ్యక్షులు, గిరిజన నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కు అర్హతే ప్రామాణికం

విశాలాంధ్ర - పాచిపెంట : సంక్షేమ పథకాలకు అర్హత ప్రామాణికంగా చూస్తున్నామని డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు వేదిక రాజన్న దొర అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం అనే సంక్షేమ కార్యక్రమానికి పాచిపెంట మండలంలో రోజురోజుకి ఆదరణ పెరుగుతూ వస్తుంది. 110 వ రోజుకు చేరుకున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నాడు పాచి పెంట మండలంలో 50వ సచివాలయం సందర్శన పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు,ప్రజలు అందరి సమక్షంలో కేక్ కట్ చేసి డిప్యూటీ సీఎంకు తినిపించారు. పాచి పెంట మండలంలో రెండవ అతిపెద్ద గ్రామం కింద పాంచాల్ని పరిగణిస్తారు.1397 కుటుంబాలు,గడపలున్న ఈ గ్రామంలో 1365 కుటుంబాలుకు సన్నవరత్నాలు సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరింది. కేవలం 32 కుటుంబాలకు మాత్రమే లబ్ధి చేకూరలేదని డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర పత్రికా ముఖంగా తెలియజేశారు. అయన కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.వారి సమస్య లు చెప్పి పరిష్కరించుకున్నారు. పాంచాలి గ్రామంలో అంతటా ఒక్కటే సమస్య ఆయనకు వినబడింది. జగనన్న కాలనీ నిర్మాణానికి స్థలాలు, ఇల్లులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.మీ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.32 మంది కుటుంబాలు లో ఉద్యోగులు ఉంటే వారికి సంక్షేమ పథకాలు వర్తింపవన్నది..అందరికీ తెలిసిన విషయమే. ఇంకొక ముఖ్య విషయం ఏమిటంటే చాలా మంది లబ్ధిదారులు పాంచాలి గ్రామంలో 2 లక్షలు, 3 లక్షలు,నాలుగు లక్షలు రూపాయలకు పైగా సంక్షేమ పథకాలలో లబ్ధి చేకూరినట్టు అధికారులు చెబుతున్నారు.జి రూప కు 4 లక్షల 32వేల 449 రూపాయలు లబ్ధి చేకూరింది. ఇంకొక దగ్గర మూడు లక్షల 40,000 లబ్ధి చేకూరింది. ప్రతి గడపగడపకు రాజన్నదొర పర్యటించి ప్రభుత్వం నుంచి అందించిన సంక్షేమ పథకాల లిస్టు చదివి మీకు అందాయా.. లేదా అని ప్రశ్నిస్తూ అందకపోతే ఎందుకు అందలేదో పక్కనే అందుబాటులో ఉన్న ఆయా శాఖల అధికార సిబ్బందికి ప్రశ్నించి వెంటనే వారి సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడిన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడ జరగలేదని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి జరిగితే చూసి ఓర్వలేని తెలుగుదేశం నాయకులు తప్పుడు ప్రకటనలు చేసి ప్రభుత్వంపై బురద జల్లినా ప్రజలు నమ్మే విధంగా లేరని ఆయన పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం తాత్సారంపై జిల్లా రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర - బెలగాం : గత నెలా 15 రోజుల నుండి ఆర్బికే కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రచార ఆర్భాటమే తప్ప నేటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విచారకరమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ధాన్యం పండించే రైతు దళారుల పాలు కావటం, రైస్ మిల్లర్ల దోపిడికి గురవడం తప్ప ప్రభుత్వం రైతును ఆదుకోలేదని ఇప్పటికే రైతు సంఘాలు వివిధ రాజకీయ పార్టీలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం ధాన్యం సేకరణలో కాలయాపన చేస్తుందని కనుక రైతు సంఘాలు రాజకీయ పార్టీలతో డిసెంబర్ ఒకటవ తేదీన గురువారం ఉదయం 10.30 గంటలకు స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి అన్ని రైతు సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులను, రైతు, రైతు శ్రేయోభిలాషులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ ఒకటవ తేదీన పార్వతీపురంలో జరుగు జిల్లా రౌండ్ టేబుల్ సమావేశంను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఈవి నాయుడు పాల్గొన్నారు.

రైతుల ఈ కేవైసీ వివరాలను పూర్తి చేయండి

విశాలాంధ్ర - సీతంపేట : సీతంపేట మండలం పరిధిలో గల రైతుల యొక్క పిఎమ్ కిసాన్ ఈకేవైసీ వివరాలను నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని మంగళవారం ఐటిడిఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో వ్యవసాయ అధికారులు, అగ్రికల్చర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం పిఓ నవ్య నిర్వహించారు. రైతులు యొక్క పిఎం కిసాన్ ఈకేవైసీ నమోదు చేసినట్లయితే రైతులకు ప్రభుత్వం ద్వార లబ్ధి చేకూరుతుంది అని తెలిపారు. పిఏఓ హరికృష్ణ, ఏఓ తిలక్ పాల్గొన్నారు.

జగనన్న కాలనీ స్థలం పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : నర్సిపురం జగనన్న కాలనీ స్థలాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మంగళ వారం పరిశీలించారు. జగనన్న కాలనీ లే ఔట్ లలో ఇళ్ల నిర్మాణం, సౌకర్యాల కల్పన అవకాశాలను పరిశీలించారు. జిల్లాలో ఇళ్ళ నిర్మాణం మరింత వేగం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. రఘురాం, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రసాద్, తహశీల్దార్ శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్.వెంకంపేటలో 'పొలంబడి'

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని ఆర్ వెంకమ్మపేటగ్రామంలో మంగళవారం నాడు జిల్లాస్థాయి పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో పాటు మేలైన యాజమాన్య పద్ధతులు మరియు సర్టిఫికేషన్ పై రైతులకు రెండురోజుల శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. దీనిలో భాగంగా మొదటిరోజు 60 మంది రైతులకు శిక్షణ ఇచ్చారు.ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు,మండల సలహా మండలి చైర్మన్ పోల ఈశ్వరనారాయణ జిల్లావనరుల కేంద్రంనుండి ఏడిఏలు ఆర్ శ్రీనివాసరావు,బిశారద పాల్గొని మేలైన వ్యవసాయ పద్ధతులగురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏఓ అవినాష్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామ వ్యవసాయసహాయకులు పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ

విశాలాంధ్ర - సీతానగరం : ఫీజియోథెరఫీ ద్వారా మంచిఫలితాలు సాధించవచ్చునని, దీనిపైతల్లిదండ్రులు శ్రద్ధవ హించాలని ఫీజియోథెరఫిస్టు డాక్టర్ జి.అజయ్ కుమార్ తెలిపారు.స్థానిక భవితకేంద్రంలో మంగళవారం ప్రత్యేక అవసరాల పిల్లలకు సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా ఫిజియోథెరపీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో గల ప్రత్యేక అవసరాల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా పిల్లలఅభివృద్ధికి పాటు పడాలని మండల విద్యాశాఖాధికారిణి సూరిదేముడు చెప్పారు. ఈ కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయులు పి.కృష్ణమోహనరావు, తల్లిదండ్రులు పాల్గోన్నారు.

నేడు జిల్లా స్థాయి జగనన్న క్రీడా సంబరాలు

విశాలాంధ్ర - బెలగాం : జగనన్న క్రీడా సంబరాలను విజయవంతం చేయాలని క్రీడల చీఫ్ కోచ్ ఎస్. వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గం స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయి జగనన్న క్రీడా సంబరాలలో పాల్గొంటారని అన్నారు. జగనన్న క్రీడా సంబరాలలో ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ప్రజా ప్రతినిధులు ప్రారంభోత్సవాలలో పాల్గొంటారని తెలిపారు. నవంబరు 30వ తేది ఉదయం 9 గంటలకు నుండి ఆర్.సి.యమ్ ప్రాంగణంలో ప్రారంభోత్సవ వేడుకలు ఉంటాయని చెప్పారు.

వాహనాలను తనిఖీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర - పాలకొండ : పట్టణ పరిధిలో గల ఏలాం జంక్షన్‌లో మంగళవారం డీఎస్పీ జీవీ కృష్ణారావు పలు వాహనాలను తనిఖీ లు నిర్వహించారు. ధృవపత్రాలు లేనివా రి నుంచి చలానా రూపంలో అపరాధ రుసుం వసూలు చేశారు. ఈ సందర్భంగా వాహనదారులతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నుంచి పెద్ద వాహనాల వరకు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని, లైసెన్స్‌లు తప్పని సరిగా ఉండాలని లేనిచో చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఆయనతోపాటు ఎస్ఐ జి. శివప్రసాద్, తదితరులు ఉన్నారు.

గణపతి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : బలిజిపేట మండలం బర్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తెర్లి గణపతి కుమారుడు అకాల మరణం చెందడం తో మంగళవారం మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట్ నాయుడు పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు మనో ధైర్యాన్ని కల్పించారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని అన్నారు మాజీ ఎమ్మెల్యే చిరంజీవులతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

జగనన్న కాలనీ సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందించాలి

విశాలాంధ్ర - విజయనగరంటౌన్ : మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన గృహ నిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం జిల్లా బీసీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విలేకరులతో మాటా డుతూ గదుల వెంకటరావు జిల్లాలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనారిటీలు, అనేకమంది కూలి పనులు చేసుకొని జీవితాలను గడువుతుండడం జరుగుతుందని తెలిపారు. చాలామందికి సొంత ఇల్లు లేక ఇంటి అద్దె చెల్లించుకోలేక సతమతం అవుట్నట్లు తెలిపారు. ప్రభుత్వం సత్వరమే ఇల్లు నిర్మాణం చేసి లబ్ధిదారులకు అందించాలని కోరారు. ప్రభుత్వం వారు ఇంటి నిర్మాణానికి కాలనీ ఇంటి నిర్మాణానికి 10 లక్షలు రూపాయలు పెంచాలని , పెరుగుతున్న ధరలు దృశ్యకాలనీ ఇల్లు మంజూరైన ప్రజలకు సబ్సిడీతో కూడిన రాయితీ ఇసుక ,ఇనుము ,రాయి ,సిమెంటు, సప్లై చేయాలని కోరారు. రాజకీయాలకతీతంగా అర్హులైన పేద ప్రజలకు ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ మాట్లాడుతూ కాలనీ ఇంటికి ప్రభుత్వం వారు ఇస్తున్న డబ్బులు ఇంటి నిర్మాణానికి సరిపోవటం లేదని తెలిపారు. పెరుగుతున్న ధరలను తట్టుకోలేక ఇల్లు నిర్మాణానికి కావలసిన ఇటిక, ఇసుక, సిమెంటు, ఇనుము ధరలు విపరీతంగా పెరిగాయని ఆందోళన వెలబుచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ రెడ్డి, గువ్వల రవి, దువ్వు సన్యాసిరావు, పీత పైడ్రాజు, గొలగాని బంగారు రాజు, మొదలగువారు పాల్గొన్నారు.

యూత్ రెడ్ క్రాస్ కమిటీలు ఏర్పాటు

విశాలాంధ్ర - గుర్ల : రెడ్ క్రాస్ సొసైటీ సేవ కార్యక్రమలలో భాగంగా విజయనగరం స్థానిక ఎం.ఆర్. స్వయం ప్రతిపత్తి కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ కమిటీలును ఏర్పాటు చేశారు. రానున్న రోజుల్లో సంబంధింత కమిటీ లలో ఉన్న విద్యార్థులకు పరిశీల పరిశుభ్రత లివిద్యత్, నీరు అదా పారిశు ద్యం, తడి పొడి చెత్త లిలిసామజిక సమస్య తో పాటు ప్రకృతి వైపరీత్యాలు ప్రథమ చికిత్సలి మొ.. అంశాలు పై అవగాహన తరగతిలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమములో రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ గౌరి శంకర్, రెడ్ క్రాస్ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు ఎం. శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫిసర్ డా. ఎం శాంబశివ రావు, జిల్లా ఎన్. ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రశేఖర్, కళాశాల సిబ్బంది విష్ణు, భాస్కరరావు పాల్గున్నారు.

ఆధార్ అనుసంధానం వేగవంతం చేయండి

విశాలాంధ్ర - కురుపాం : ప్రతి ఒక్కరి ఓటు కార్డ్ కూ ఆధార్ అనుసంధానం వేగవంతం చేయాలని తహశీల్దార్ ఆర్.రమేష్ కుమార్ ఆదేశించారు.. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆధార్ అనుసంధానం 6 బి ఫారానికి సంబంధించి బిఎల్ఓ లతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా తమ ఓటు కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకునేందుకు ఓటర్లను చైతన్యపరచి డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని, 18ఏళ్లు నిండిన యువతీ యువకులకు కొత్తగా ఓటు హక్కు కల్పించడానికి 6-బి ఫారంకు సంబంధించి అవగాహన కల్పించి ఓటు హక్కులు పొందేలా చేయాల్సిన బాధ్యత బిఎల్ ఒదేనిని అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, బిఎల్ ఒలు పాల్గొన్నారు.

ఆసుపత్రిలకు కుర్చీలు, వాటర్ క్యాన్లు వితరణ

విశాలాంధ్ర - కురుపాం : మండలంలోని మొండెఖల్ , నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మరియు పెద గోత్తిలి సబ్ సెంటర్ కు మంగళవారం పెదగోత్తిలి సర్పంచ్ టీ లోకనాథం కుర్చీలు, మినరల్ వాటర్ క్యాన్లు స్వచ్ఛందంగా వితరణ గా అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలు ప్రజలకు గర్భిణీలకు వైద్యులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తూ గిరిజనులకు ఎల్లవేళలో వైద్యులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని కావున అది నాకు నచ్చి గిరిజన ప్రజలు త్రాగటానికి మినరల్ వాటర్ క్యాన్లను ఆస్పత్రిలో కూర్చోవడానికి కుర్చీలను అందజేశానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీలకంఠాపురం వైద్యులు అభినవ్ కుమార్ మొండెఖల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మొండెఖల్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఈ క్రాప్ రశీదు పంపిణీ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : రైతులకు ఇ - క్రాప్ నమోదు చేసిన రశీదు డౌన్ లోడు చేసి పంపిణీ చేసే కార్యక్రమాన్ని మూడు రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ వ్యవసాయ అది కారులను ఆదేశించారు. మంగళవారం వ్యవసాయ, అనుబంధశాఖల అధికారులతో వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వ్యవసాయశాఖ కమీషనరు ఆదేశాల ప్రకారం ఇ-క్రాప్ నమోదు చేసిన రైతులకు రశీదు కాపీ అందజేయవలసిన బాధ్యత వ్యవసాయ అదికారులపై ఉందని ఈ కార్యక్రమాన్ని మూడు రోజులలో పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైతే వాలంటీర్ల సేవలు వినియోగించుకోవచ్చునని తెలిపారు. ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం డబ్బులు జమకాని, పెండింగులోగల రైతుల ఖాతాలను ఇ-కెవైసీ పూర్తి చేయాలని తెలిపారు. పశు సంవర్ధకశాఖ, ఉద్యానవనశాఖ, మత్స్యశాఖల అధికారులతో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, జిల్లా ఉద్యాన అధికారి కెవిఎస్ఎన్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎ. ఈశ్వరరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి వేమూరి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు న్యాయ చట్టాలపై అవగాహన పొందాలి

విశాలాంధ్ర - కురుపాం : విద్యార్థులు చిన్న తనం నుంచే న్యాయ చట్టాలు పై అవగాహన కలిగి ఉండాలని కురుపాం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఈ.ఆంజనేయులు సూచించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగా హనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా విద్య హక్కు చట్టం ,బాలిక సంరక్షణ చట్టం ,గృహహింసచట్టం ,మహిళా రక్షణ చట్టం ,బాల్య వివాహ నిర్మూలన చట్టం ,దిశాచట్టం తదితర చట్టాలు తో పాటు రాజ్యాంగ బద్ధంగా సంక్రమించిన హక్కులు... భాద్యత లు గురించి వివరించారు. న్యాయ చట్టాలు పై అవగాహనా కలిగి ఉండటం వలన లాభాలు... లేకపోవడంతో కలిగే నష్టం వివరించారు. ఈకార్యక్రమంలో న్యాయ వాదులు కుమారస్వామి ,కె.అశోక్ ,బి.చంద్ర మౌళి ,పారాలీగల్ వాలంటీర్ అంధవరపు కోటేశ్వరరావు ,ప్రధానోపాధ్యాయులు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.